క్లుప్తంగా

రోడ్డుకు మరమ్మతు



కన్నాయిగూడెం: మండలంలోని తుపాకులగూడెం నుంచి దేవాదుల వరకు కొన్ని రోజుల నుంచి గుంతలో అవస్థలు పడుతున్న ప్రయాణికులకు కొంత ఉపసమనం లభించింది. గుంతలకు తాత్కాలికంగా కాంక్రెట్‌తో మరమ్మతు చేశారు. కాని, బీటీ రోడ్డు కావడంతో మళ్లీ త్వరగానే ధ్వంసం అవుతుందని పలువురు విమర్శిస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



వాజేడు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ముందుంటుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బోదెబోయిన పరమేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని పలు పాఠశాలల్లో బుధవారం ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిరజీవి, కార్యవర్గ సభ్యులు బాలాజి, నాగేంద్ర ప్రసాద్, బోదెబోయిన శ్రీనివాసరావు, సోడె రాంబాబు ఉన్నారు.

సన్మానం



కన్నాయిగూడెం: మండలంలోని ఏటూరు గ్రామానికి చెందిన దళిత బిడ్డ చిట్యాల గణేశ్ ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. దీంతో ఎంఏబీ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో గణేశ్‌కు సన్మానం చేశారు. కార్యక్రమంలో నాగబాబు, బానయ్య, రాజబాబు, బాబు, అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ సిద్దబోయిన సాగర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గౌరమ్మ పూజలు



వెంకటాపురం(కె): మండల కేంద్రంలో ఘనంగా కోటి హరిద్రా గౌరమ్మ పూజలను బుధవారం నిర్వహించారు. ఈ సందదర్భంగా మహిళలు మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి కోటి హరిద్ర గౌరమ్మలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా



వెంకటాపురం(కె) : మండల పరిధిలోని బెస్తగూడెం, రామచంద్రాపురం గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాలపై కళాజాతా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కళాజాతా సారధి, గోల్కొండ బుచ్చన్న బృందం సభ్యులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కనకం రాజేందర్, కుమార్, భాస్కర్, భద్రయ్య, శ్యామ్ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



వాజేడు: ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్ల సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా అరికెల్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా తాటి రవి, ఉపాధ్యక్షులుగా యాలం రాంబాబును ఎన్నుకున్నారు.

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం



గూర్రేవుల గ్రామంలోని డ్రెయినేజీలో పేరుకుపోయిన మురుగు



ముప్పనపల్లిలో పేరుకుపోయిన చెత్తాచెదారం

గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే..
- డ్రెయినేజీలో పేరుకుపోయిన మురుగు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

కన్నాయిగూడెం: మండలంలోని పల్లెలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంది. సర్పంచ్‌ల పదవికాలం పూర్తికావడంతో ప్రభుత్వం మండల పరిధితో 11 గ్రామ పంచాయతీల్లో అధికారులతో ప్రత్యేక పాలనను ఏర్పాటు చేసింది. ప్రత్యేక పాలన ఏర్పాటు చేసినప్పటి నుంచి గ్రామాల్లో పారిశుద్ధ్యం పేరుకు పోయింది. వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. సైడ్ కాల్వల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోందని మండల వాసులు వాపోతున్నారు. పారిశుద్ధ్య పనులు చేయించాల్సిన పంచాయతీ కార్యదర్శులు తమకు ఎమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామాల్లో దోమలు వ్యాప్తి చెంది, రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ప్రధాన రహదారులకు వారంలో ఏదో ఒక రోజు పైపైన పారిశుద్ధ్య పనులను చేసి పంచాయతీ సిబ్బంది చేతులు దులుపుకుంటున్నారు. ఏమిటని ఎవరైన అడుగుతే పంచాయతీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని కనీసం ట్రాక్టర్లల్లో డీజిల్ పోయడానికి లేక అప్పులు చేయడం, తమ జీతం నుంచి పెట్టవలసి వస్తుందని పంచాయతీ కార్యదర్శులు చెపుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి పనులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



పట్టించుకోవడం లేదు..
మండలంలోని అన్ని గ్రామాలు చెత్త చెదారంతో ఉన్నాయి. అధికారులు చెత్త తొలగించడంలేదు. పండగ సమయంలో, లేదంటే ఎవరైన ఉన్నతాధిరులు వస్తున్నారంటే మాత్రమే చెత్తను తొలగిస్తున్నారు. డ్రెయినేజీలు మురుగుతోనే ఉంటున్నాయి. మురుగుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజల సమ్యలను ఎవరూ పట్టించుకోవడంలేదు.
– అశోక్, బీఆర్ఎస్ మండల యూత్ నాయకుడు

ఇబ్బంది లేకుండా చూస్తాం..
మండలంలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేస్తున్నాం. కానీ కొంత నిధుల కొరతతో పనులు వెనకబాటుకు గురవుతున్నాయి. డ్రెయినేజీల్లో ఉన్న వ్యర్థాలాను తొలగించే పనులు వెంటనే చేపడుతాం. ఇప్పుడు జరుగుతున్న కులగణనతో పనులపై దృష్టిసారించలేక పోయాం. ఇక నుంచి ఎప్పటికప్పుడు తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.
– అనిత, ఎంపీడీఓ

పాఠశాలల అభివృద్ధే ధ్యేయం

- సినాప్సిస్ డైరెక్టర్ నరేందర్



కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు

గోవిందరావుపేట: పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా సినాప్సిస్ సంస్థ పని చేస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ నరేందర్ అన్నారు. సినాప్సిస్ వారి ఆర్థిక సాయంతో యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని చల్వాయి ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు బుధవారం ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా సినాప్సిస్ సైట్ హెడ్ సీనియర్ డైరెక్టర్ నరేందర్, మేనేజర్లు నాగార్జున, వంశీ, యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రోగ్రాం మేనేజర్లు భాను ప్రసాద్, రాములు, తిప్పని రమేష్ లు హాజరయారు. ఈ సందర్భంగా ప్రాధానోపాధ్యాయులు మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ.. పాఠశాలలో పలు అభివృద్ధి పనులు చేయడం కోసం దత్తత తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం, విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు. పాఠశాలలో ఇప్పటికే కంప్యూటర్ ల్యాబ్, ఆర్వో వాటర్ ప్లాంట్, డైనింగ్ హాల్‌లో 150 మంది పిల్లలు కూర్చోని భోజనం చేయడానికి టేబుళ్లు, బెంచీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్నారు. ఇవే కాకుండా ఇంకా పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు చందారెడ్డి, చాప బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో సిబ్బందిని నియమించాలి

- సీపీఎం నాయకుడు గుండబోయిన రవిగౌడ్



దుబ్బగూడెంలో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

ములుగు రూరల్: మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలను నియమించాలని సీపీఎం నాయకుడు గుండబోయిన రవిగౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం పెగడపల్లి పంచాయతీ పరిధి దుబ్బగూడెంలో అంగన్‌వాడీ భవనం వద్ద గ్రామస్తులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల క్రితం దుబ్బగూడెంలో అంగన్‌వాడీ భవనం నిర్మించినప్పటికీ టీచర్, ఆయాను నియమించలేదని అన్నారు. దుబ్బగూడెం గ్రామంలోని బాలింతలు, గర్భిణులు, చిన్నారులు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెగడపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీంతో పాటు ఏజెన్సీలో యాపలగడ్డ, లాలాయిగూడెం గ్రామాలలో భవనాలు నిర్మించి నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర స్పందించి అంగన్‌వాడీ టీచర్, ఆయాలను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుడు ముత్తారం, సాంబయ్య, సమ్మయ్య, సారక్క, రవికుమార్, పుష్ప, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం తనిఖీ



మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డాక్టర్ విపిన్ కుమార్

ఎస్ఎస్ తాడ్వాయి: మండల పరిధిలోని మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్కీం కింద సెలెక్ట్ అయింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా స్కీం కింద చేయాల్సిన పనులను పీహెచ్‌సీ వైద్యాధికారి రణధీర్, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులు బీపీ, మధుమేహం పరీక్షల మూడవ దశను వందశాతం పూర్తి చేయాలన్నారు. నిర్ధారణ అయిన వారికి మందులను అందించాలని ఆశ కార్యకర్తలు, సిబ్బందికి సూచించారు. వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలోని మందుల నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, డాక్టర్ శ్యామ్, జిల్లా క్వాలిటీ అక్సిడెంట్ మేనేజర్ శరత్, హెల్త్ సూపర్‌వైజర్ సరస్వతి, ఆరోగ్య కార్యకర్త తిరుపతయ్య, రాజ్యలక్ష్మీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కార్మికులు

గోవిందరావుపేట: జిల్లా కేంద్రంలో డిసెంబర్ 3న నిర్వహించనున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సదస్సును విజయవం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. పస్రా రాంపూర్‌లో బుధవారం కల్లు మండువలో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం సమావేశానికి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరై సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జక్కు రాజు గౌడ్ మాట్లాడుతూ.. జిల్లా సదస్సుకు జిల్లాలోని ప్రతీ మండలం, గ్రామం సొసైటీల నుంచి గీత కార్మికులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి నర్సయ్య, బుర్ర వేణు, జక్కు భిక్షపతి, జక్కు వేణు, పూజారి సారంగం, బొమ్మగాని శోభన్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతాలకు వెళ్లడమే శ్రేయస్కరం

- పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్



మాట్లాడుతున్న ప్రభాకర్

ఏటూరునాగారం: గోదావరి వరదలు వచ్చినప్పుడల్లా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడపాల్సి వస్తుందని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లడమే శ్రేయస్కరమని పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని బూటారం గ్రామంలో సోలం బొక్కారావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ.. ఏజెన్సీలో గ్రామాభివృద్ధి కోసం గ్రామ సభలదే అంతిమ నిర్ణయం పెసా చట్టం ద్వారా కల్పించబడిందన్నారు. కుల ఆచార, సంప్రదాయాలకు అనుగుణంగా నిర్ణయాలు చేసుకొని తీర్మానించుకోవాలని చట్టంలో పేర్కొనబడిందన్నారు. గ్రామంలో 260 మంది ఓటర్లు ఉండగా 150 పైగా హాజరై ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నరన్నారు. తుపాకులగూడెం ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన గ్రామంలోని సుమారుగా 95 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవాలని, ఇందిరమ్మ పథకం కింద బోర్లు వేయాలని, చెరువు నిర్మాణాలు, బూటారం, ఎక్కెల, చింతలపాడు గంటల కుంట గ్రామాలను కలుపుకొని ప్రత్యేక పంచాయతీ చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, కన్నయ్య, వెంకటనారాయణ, లక్ష్మణ్‌రావు, బుచ్చిమల్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు కనీస వేతనం చెల్లించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్య



నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

ఏటూరునాగారం: కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ పే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వీస్ రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా వసతి గృహల నిర్వహణ కోసం కేర్ టేకర్‌ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పత్రి కిరణ్, నాయకులు సంతోష్, ఉపాధ్యాయులు అరుణ, హరిత, శ్రీదేవి, స్వరూప, విజయ, రమ్యకృష్ణ, మమత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

వెంకటాపురం(కె): మండల పరిధిలోలని నూగూరు గ్రామంలో బుధవారం ఏపీజీవీబీ బ్యాంకింగ్ సేవలపై వీఎస్ఆర్ రూరల్ మీడియా కళాకారులు కళా ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. బ్యాంక్ సేవలపై, బీమా పథకాలు, రుణాలు మంజూరు, సురక్షపథకం, జీవనజ్యోతి, పీఎం యోజన, పెన్షన్ పథకాలపై వివరించారు. బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ కుమార్, రాజు ఉన్నారు.

బాల్యవివాహాలు అభివృద్ధికి నిరోధకాలు



ఏటూరునాగారం: అవగాహన కల్పిస్తున్న అధికారులు



గోవిందరావుపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఓంకార్

- బాలల పరిరక్షణ జిల్లా అధికారి హరికృష్ణ

ఏటూరునాగారం: బాల్య వివాహాలు బాలికల అభివృద్ధికి నిరోధకాలని బాలల పరిరక్షణ జిల్లా అధికారి హరికృష్ణ, బాలికల అభివృద్ధి అధికారి(జీసీడీఓ) రమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగరికంగా ఎంతో అభివృద్ధి చెందినా నేటికీ బాల్య వివాహాలు జరగడం దురదృష్టకరమన్నారు. బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ములుగు మారుమూల జిల్లా అయినప్పటికీ జిల్లాలో బాల్యవివాహాలు తగ్గించడంలో ఎంతో కృషి చేస్తున్నందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగము, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బందిని రమాదేవిని హరికృష్ణ అభినందించారు. అనంతరం బాల్య వివాహ నిషేధ చట్టం–2006 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. సుమన్, అరుణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

గోవిందరావుపేట: బాల్యాన్ని బాల్య వివాహం ఛిదిమేస్తుందని బాల్య వివాహాలను అరికట్టాలని బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ అన్నారు. మండల పరిధిలోని చల్వాయి కేజీబీవీ స్కూల్‌లో బాలల పరిరక్షణ విభాగం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో బుధవారం బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీఎల్ఎస్ఏ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ హాజరై మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశానుసారం బాల్య వివాహాల నిర్మూలనకు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పోలీస్, ఇతర అన్ని శాఖలు కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రవి కుమార్, పాఠశాల ఎస్ఓ వెంకటలక్ష్మీ, సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ నాగమణి పాల్గొన్నారు.

బియ్యం అందజేత



బియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

కన్నాయిగూడెం: మండలంలోని ఏటూరు గ్రామంలో చిట్యాల లాలక్క అనే మహిళ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డేగల బానయ్య ఆధ్వర్యంలో బుధవారం పరామర్శించి బియ్యం, సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, గాయం రాజబాబు, బాలరాజు, బండి రాంబాబు, పూనెం రవి, రాజు, వెంకటేశ్, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కె.కృష్ణ జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు జెడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ సాంబశివరావు బుధవారం తెలిపారు. ఇటీవల పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పేర్కొనానరు. దీంతో ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ రహదారిపై బారికేడ్ల ఏర్పాటు



బారికేడ్‌ను ఏర్పాటు చేస్తున్న ఎస్సై రామకృష్ణ

ములుగు రూరల్: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మండలంలోని జాకారం, అబ్బాపూర్ క్రాస్ వద్ద జాతీయ రహదారిపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెండవ ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ.. జాకారంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామస్తులు రోడ్డు ప్రమాదాలు తరుచు జరుగుతున్నాయని తెలిపారని అన్నారు. దీంతో రోడ్డు క్రాస్‌ల వద్ద బారికేట్లను ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణ చేపడుతున్నామని అన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



వనం రాజు మృతదేహం

ములుగు రూరల్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జాకారం సమీపంలోని బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలకేంద్రానికి చెందిన వనం రాజు(32) ఏటూరునాగారం పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. జాకారం సమీపంలో జాతీయ రహదారి పనుల్లో భాగంగా వన్ వే ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో హనుమకొండ నుంచి ములుగు వైపు వస్తున్న లారీ వెనక నుంచి ఢీ కొట్టింది. దీంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. రాజు మృత దేహాన్ని ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య, బంధువుల రోధనలు ఆస్పత్రిలో మిన్నంటాయి. కాగా, మృతురాలి బంధువులు న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై ధర్నాకు దిగగా సీపీఎం నాయకులు ఎండీ గఫూర్, రత్నం ప్రవీణ్, రవీందర్, సద్దాం హుస్సేన్ మద్దతు తెలిపారు. దీంతో రహదారిపై వాహనాలు గంట సేపు నిలిచిపోగా సంఘటన స్థలానికి సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు చేరుకొని న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మృతుడి భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ



ఏటూరునాగారం: మండలంలోని రొయ్యూర్ గ్రామానికి చెందిన రాజు, మండల కేంద్రానికి చెందిన మర్తూజా ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. దీంతో వారు ఆర్థిక సాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రాజుకు రూ.60వేల చెక్కు, ముర్తూజాకు రూ.27500ల చెక్కు మంజూరైంది. కాగా, ఈ చెక్కులను బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆయూబ్, గుడ్ల దేవేందర్, బాలరాజు, నర్సింహారావు, గౌస్ పాల్గొన్నారు.